నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 20 డిసెంబరు 2024 పేజీలు 8


### పనులు పూర్తి చేయడం పై
# లక్ష్యాలు నిర్ధేశించుకోవాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** మూడువందరోజుల ప్రణాళికలో పనులు పూర్తి చేయడంపై లక్ష్యాలు నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వందరోజుల లక్ష్యాల పురోగతిపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సంబంధించి గ్రామాల వారీగా వేసవి కార్యచరణ ప్రణాళికను త్వరిగతిన పంపాలన్నారు.. పీజీఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన అర్జీలకు సంబంధించి వాస్తవ పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. మిగతా 2లో

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** నేను రైతు బిడ్డనే, పొలం, రైతు విలువ తెలుసు, రైతులు పడే కష్టాలు తెలుసని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. మండల పరిధిలోని బూరుగుల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ తాను కూడా రైతు బిడ్డనేనని, రైతుల కష్టం తనకు తెలుసన్నారు. నంద్యాల చుట్టు పక్కట పచ్చని పొలాలు దర్శనమిస్తుంటే నంద్యాల జిల్లాకు చిట్టచివరి గ్రామమైన బూరుగలలో మాత్రం రాళ్ళతో నిండి ఉండడాన్ని చూస్తుంటే బాధాఉందన్నారు. దాదాపు బూరుగల గ్రామంలో 1250 ఎకరాల చుక్కల భూములు ఉన్నాయని, ప్రభుత్వ భూములను, ప్రభుత్వ ఆస్తిని మనమందరం కాపాడుకోవాలన్నారు. అందులో భాగంగానే గ్రీవెన్స్‌లలో భూ సమస్యలు అధికంగా వస్తున్నందునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, రెవెన్యూ సదస్సులలో రైతులు వారి భూములకు సంబందించిన సమస్యలు ఉంటే పరిష్కరించుకోవచ్చని, సమస్యల పట్ల మిగతా 2లో

- ప్రభుత్వ ఆస్తులు మనందరివీ.. వాటిని మనమే కాపాడుకుందాం
- అర్జీలు స్వీకరించిన 45 రోజుల్లో సమస్యలు పరిష్కారం
- బూరుగల గ్రామంలో 1250 ఎకరాల చుక్కల భూమి ఉంది
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

### నేను రైతు బిడ్డనే ..
# పొలం విలువ తెలుసు..



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి గణియా

### ఉచితం మాటున
# ఇసుక దోపిడి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** సామాన్యులకు, గృహాలు నిర్మించుకునే పేదలకు ఇసుక అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో కూటమీ ప్రభుత్వం ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశ పెట్టింది. దీన్ని ఆసరగా తీసుకొని కొందరు అక్రమార్కులు గంజహళ్లి దగ్గర ఉన్న హంద్రీనదిని తోడుస్తున్నారు. ఆదోని, అరెకల్లు, బిల్లెకల్లు, దేవిబెట్ట, ఎమ్మిగనూరు, గోనెగండ్ల ప్రాంతాల వారు యదేచ్ఛగా ఇసుకను తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో గంజహళ్లి గ్రామ రైతులు తమ పొలాలకు వెళ్లే దారులు దెబ్బతింటున్నాయని బోరుమంటున్నారు.అలాగే స్వంతపనులకు కాకుండా ఇసుకను వ్యాపారం చేస్తున్న 50 ట్రాక్టర్లు ఇసుక కోసం గురువారం మిగతా 2లో



అక్రమ ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు

- అడ్డుకున్న గంజహళ్లి పంచాయతీ కార్యదర్శి, పోలీసులు
- గాజులదిన్నె ప్రాజెక్టు భూమి తనదేనంటూ అక్రమంగా వసూళ్లు



హంద్రీ నదిని ఇసుక కోసం తవ్వేసి గుంత చేసిన దృశ్యం

# ట్రాక్టర్లను నిలిపిన రాయల్టీ అధికారులు

- రాయల్టీలు లేకపోవడంతో ట్రాక్టర్లు నిలిపివేత
- ట్రాక్టర్ యజమానులు,కార్మికులు రోడ్డుపై నిరసన
- నిరసన చేయడంతో రోడ్డు పై నిలిచిపోయిన భారీ ట్రాఫిక్ ..

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** పారిశ్రామిక కేంద్రమైన బేతంచెర్లలో సుమారు 300లకు పైగా నాపరయి పరిశ్రమలు ఉన్నాయి.పరిశ్రమలకు కావాలసిన ముడి సరుకు నాపరాయిని బనగాన పల్లె మండలం మిగతా 2లో



రోడ్డు పై నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న ట్రాక్టర్ల యజమానులు,కార్మికులు

### రసాభాసల మధ్య
# ప్రజావేదిక

- పోలీసు బందోబస్తు మధ్య సామాజిక తనిఖీ ( ప్రజా వేదిక )




ప్రజా వేదికలో వాదోపవాదాలు చేసుకుంటున్న దృశ్యం

### 24 కేజీల గంజాయి
# స్వాధీనం

- గంజాయి కేసులో 9 మంది అరెస్టు.. రిమాండ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని జోహరాపురం ప్రాంతంలో నివాసముంటూ వివిధ ప్రాంతాలకు గంజాయిని సప్లయ్ చేస్తున్న 9మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు 3వ పట్టణ సీఐ శంకరయ్య తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని నగరానికి తెచ్చి పలు ప్రాంతాల్లో యువతకు విక్రయిస్తున్న నగరానికి చెందిన షబ్బీర్, సయ్యద్, అక్బర్, నంద్యాలకు చెందిన బొరుగుల మహరాజ్‌తోపాటు ప్రదీప్‌కుమార్ రెడ్డి ,కృపాకర్, అమృద్దీన్,కేశాలు, హుస్సేన్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 24కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువా రం వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరు చగా జడ్జి 14రోజుల రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

## పనులు పూర్తి చేయడంపై లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

(మొదటి పేజి తరువాయి)


సమావేశంలో పాల్గొన్న అధికారులు

మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి వారం గ్రామాలను సందర్శించాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి అధికారులు నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. ఉపాధి హామీ పనుల్లో ఇన్‌స్టిట్యూషనల ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాంటేషన్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తాం


అర్జీలు అందజేస్తున్న రైతులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ కె.రమాదేవి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పగిడిరాయి గ్రామంలో వీఆర్వో నయోమి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బోడబొండ సౌజన్య అధ్యక్షతన రెవెన్యూ సదసున నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు రైతులు తహసీల్దార్‌కు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సుధాకర్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ లక్ష్మణ్, టీడీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, చక్రపాణి, డీలర్ లక్ష్మికాంతరెడ్డి, డీలర్ సుంకన్న, డీలర్ రంగస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ రాము పాల్గొన్నారు.

## అర్హులైన యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న పవన్‌కుమార్‌రెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు కోవెలకుంట్ల మండలంలో డీఎల్‌ఓల ద్వారా గానీ, ఆన్‌లైన్ ద్వారా గానీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ఫారం -6 ద్వారా ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ -19 బెస్బల్ జాతీయ క్రీడలకు ఎంపికైన గోనెగండ్ల విద్యార్థినీ



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఎస్జీఎఫ్ అండర్ 19 బేస్బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో గోనెగండ్ల కస్తూరాబా పాఠశాల విద్యార్థిని గొల్ల రాజేశ్వరి తన ప్రతిభ చాటింది. రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 14 నుంచి 16 వరకు సత్తెనపల్లి లోని లోయర్ ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించారు. ఈ పోటీలలో కర్నూలు జిల్లాకు చెందిన అండర్ 19 విద్యార్థినిలు పాల్గొన్నారు. అందులో గోనెగండ్లలో కస్తూరీ బా స్కూల్ ఇంటర్మీడియట్ చదవుతున్న రాజేశ్వరి ఈ పోటీలలో పాల్గొని ప్రతిభ కనపరచి జాతీయ క్రీడలకు ఎంపికైంది. దీంతో గోనెగండ్ల కస్తూరి భా పాఠశాల ఎస్వో విద్యావతి, ఉపాధ్యాయులు, పలువురు గ్రామస్థులు రాజేశ్వరిని అభినందించారు. జాతీయ క్రీడలలో కూడా ప్రతిభ కనపరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలకి కోరారు.

## నేషనల్ కరాటేలో సిల్వర్ పతకం సాధించిన విద్యార్థినీ

### స్వాగతం పలికిన కుడో ప్రెసిడెంట్ వై.మద్దిలేటి


విద్యార్థులకు స్వాగతం పలికిన కరాటే మాస్టర్లు, అసోసియేషన్ సభ్యులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** పంజాబ్ రాష్ట్రంలోని లూథియానాలో ఈనెల 11వ తేది నుండి 17వ తేది వరకు జరిగిన స్కూల్ గేమ్స్ నేషనల్ కరాటే పోటీల్లో కర్నూలు జిల్లా, వెల్దుర్తి పట్టణానికి చెందిన యస్మిత అనే విద్యార్థినీ సిల్వర్ పతకం సాధించి రాష్ట్రానికి, జిల్లాకు పతకాలు సాధించిన మహమ్మద్ గౌస్, చైతన్యలక్ష్మి, మహేష్, కావ్య అనే విద్యార్థినీ, విద్యార్థులకు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో గురువారం కర్నూలు రైల్వేస్టేషన్‌లో జిల్లా కుడో అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. మద్దిలేటి, సెక్రటరీ వరుణ్‌లు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కర్నూలు కోచ్ షోటోకన్, కరాటే అసోసియేషన్ ఇంచార్జి ఖాజాహుస్సేన్, తల్లిదండ్రులు నాగమణి, జ్యోష్నా స్వాగత ఆహ్వానంతోపాటు శాలువాలు కప్పి కేక్‌కట్ చేయించారు. భవిష్యత్తులో ఒలంపిక్ స్థాయిలో పాల్గొని భారతదేశ జెండానుదేశవిదేశాలలోఎగురవేయాలనిఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించారు.

# ఉచితం మాటున ఇసుక దోపిడి

(మొదటి పేజి తరువాయి)

గంజహళ్లి హంద్రీనదికి వచ్చాయి. దీంతో గ్రామ కార్య దర్శి వెంకటేశ్వర్లు, పోలీసులు ఇసుకను తోడే హంద్రీ నది లోకి వెళ్లి ఇసుకను లోడ్ చేసుకుంటున్న ట్రాక్టర్ ల దగ్గరకు వెళ్లి వెనక్కి పంపారు. గాజులదిన్నె ప్రాజెక్టలోకి మునక పోయిన భూమి (ప్రభుత్వ భూమి సర్వేనెం 282/13, 15.12 ఎకరాలు తో పాటు మరి కొన్ని సర్వే నెంబర్లలోని భూమి) తమదే నని కొందరు వ్యక్తులు ట్రిప్పు ట్రాక్టర్ కు రూ.500 వసూళ్లు చేస్తున్నాడనే ఆరోపణ ఉంది. అలాగే చోటా మోటా నాయకుల చేతివాటానికి అడ్డులేకుండా పోయింది. గంజహళి నుంచి అక్రమంగా ప్రతి రోజు 100 ట్రిప్పులకు పైగానే ఇసుకకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విధంగా హంద్రీ నదిలోని ఇసుకను తరలిస్తే భూగర్భజలాలు అడుగంటి పోయి వచ్చే వేసవిలో గ్రామాంలో తాగునీటి సమస్య వస్తుందని గ్రామస్థులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి అ క్రమంగా ఇసుకను తరలించి వ్యాపారం చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**గ్రామ పంచాయతీ రోడ్డు దెబ్బతింటున్నాయి: వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి గంజహళ్లి :** గ్రామకార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రాక్టర్లు ఆధిక ఇసుక లోడ్తో గ్రామంలోని పంచాయతీ రోడ్డు పై తిరుగుతుండటంతో రోడ్డు దెబ్బతింటున్నాయి. ఇసుక తరలిపోవడంతో వేసవి కాలంలో భూగర్భజలాలు అడుగంటి పోతాయి. వచ్చే వేసవిలో గ్రామంలో తాగునీటి సమస్య వస్తుంది. అలాగే హంద్రీ నది పక్కన ఉన్న పంటభూములకు వెళ్లే రోడ్లు ఇసుక ట్రాక్టర్ల కారణం దెబ్బతుంటుందిని సాగు చేసిన పంటలపై దుమ్ము పేరుకోవడంతో పంటలు కూడా దెబ్బతిని దిగుబడి తగ్గుతుందని రైతులు ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు.

**అక్రమంగ ఇసుకను తరలిస్తే సహించం: గంగాధర్, సీఐ గోనెగండ్ల :** ప్రభుత్వం సొంత పనులకు ఇసుకను ఉచితంగా ప్రకటించిందే కాని అక్రమంగా వ్యాపారం చేసుకోవడం కోసం కాదు. అవసరం అయిన వారు ఉచితంగా స్వేచ్ఛగా ఇసుకను తీస కుకోవచ్చు కాని వ్యాపారం కోసం అయితే సహించమని ఆయన అన్నారు. గురువారం ఆక్రమంగా తరలించేందుకు ట్రాక్టర్ వస్తున్నట్లు తెలిసి ఇసుక వ్యాపారం చేసే ట్రాక్టర్లను అడ్డుకొని వెనక్కి పంపామని సీఐ గంగాధర్ తెలిపారు.

# నేను రైతు బిడ్డనే..పొలం విలువ తెలుసు..

(మొదటి పేజి తరువాయి)


కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న రైతులు

అర్జీలను అధికారులకు అందజేస్తే 45 రోజులలో వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామాల్లో సిసి రోడ్లు, గోకుల షెడ్ల నిర్మాణాల టార్గెట్ పూర్తి చేసేందుకు 2025 ఏప్రిల్ నుండి వాటిని నిర్మించేందుకు అనుమతులు ఇవ్వడం జరగుతుందన్నారు. నంద్యాల జిల్లాలో 5 లక్షల ప్రభుత్వ భూమి ఉందని, ప్రభుత్వ భూమిని అమ్ముకోవడం నేరమని, ప్రభుత్వ భూములు కబ్జాలకు, అక్రమార్కుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అదేవిధంగా వారసత్వ భూములకు అందరి అంగీకర ముండే విధంగా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

**కలెక్టర్ దృష్టికి సమస్యలు :** ఇతర గ్రామ పంచాయితీలోని ఇతరులకు బూరుగల గ్రామంలో ఎలా పట్టాలు ఇస్తారని రైతులు కలెక్టర్ రాజకుమారి గణియా దృష్టికి తీసుకొచ్చారు. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్- 913లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అందులో వేరొకరికి పట్టా ఏవిధంగా ఇస్తారంటూ రైతు బోయ లక్ష్మణుడు కలెక్టర్‌కు విన్నవించారు. దాదాపు 70 సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటున్నానని, అదేవిధంగా 30 సంవత్సరాలుగా సర్వే నెంబర్- 175లో పొలాన్ని సాగుచేసుకుంటున్నానని కానీ ఇతరులకు పట్టా ఇవ్వడం ఏమిటనీ రైతు బోయ నాగన్న సైతం కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం సమస్యలను అర్జీల ద్వారా స్వీకరించిన కలెక్టర్ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, డోన్ ఆర్‌డిఓ నరసింహులు, బూరుగల సర్పంచ్ ఎస్.భువనేశ్వరి, ఎంపిటిసి శివకుమారి, స్పెషల్ అధికారి హరినాథ్‌రెడ్డి, తహశిల్దార్ భారతి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, విఆర్ఓ నారాయణ, గ్రామ నాయకులు చిన్నకృష్ణయాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్యాంరెడ్డి, తులసిరెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్లను నిలిపిన రాయల్టీ అధికారులు

(మొదటి పేజి తరువాయి)




రామకృష్ణాపురం, పలుకురు క్వారీల నుండి ట్రాక్టర్ల ద్వారా బేతంచెర్లకు సరఫరా వ్యాపారం జరుగుతుంది.రాయల్టీలు లేకపోవడంతో బేతంచెర్ల రాయల్టీ అధికారులు ట్రాక్టర్లని నిలిపివేయడంతో ట్రాక్టర్ల యజమానులు, కార్మికులు బేతంచెర్ల రైల్వే గేటు వద్ద నిరసనకు దిగడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు బేతంచెర్ల ఎస్.ఐ.రమేష్‌బాబు మైనింగ్ జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. క్వారీల యజమానులు నాపరయిని ఇతర ప్రాంతాలకు తరలించాలంటేఆన్‌లైన్ రవాణా అనుమతులు తీసుకోవాలి. అయితే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆగస్టులో డిపార్ట్మెంట్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ అధికారులు క్వారీలకు ఈ సి,మైనింగ్ ప్లాన్,మొదలగు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరి చేయడంతో క్వారీల యజమానులకు రాయల్టీలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా గత వైసీపీ ప్రభుత్వం మైనింగ్ శాఖకు సంబంధించిన కన్సిడరేషన్ ఫీజు మైనింగ్ శాఖ పరిధిలోకి వచ్చే ఖనిజాలు త్రవ్వకలపై రాయల్టీకి సమానమైన కన్సిడరేషన్ ఫీజు యజమానులు చెల్లించాలని 2021లో జీవో తెచ్చింది. ఈ జీవో నాపరయి క్వారీలకు గత ప్రభుత్వం కొంతమేర ఉపశమనం కల్పించింది. అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం నాపరయి క్వారీల యజమానులు కూడా కన్సిడరేషన్ ఫీజు చెల్లించాలని నిబంధనలు పెట్టడంతో గత 2021 నుంచి ఇప్పటి వరకు క్వారీల యజమాను లకు ఒక్కొక్కరికి సుమారు రూ.20 నుంచి 40 లక్షల వరకు పెండింగ్ ఉన్నట్లు చూపడంతో యజమానులు లబోదిబోమంటున్నారు. క్వారీల యజమానులు ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా పాటించకపోవడం,మరియు కన్సిడరేషన్ ఫీజు తప్పనిసరిగా చెల్లించాలని చెప్పడంతో రాయల్టీలు ఆన్ లైన్ లో రావడం లేదు. ఈ సమస్యతో క్వారీలలో పనిచేసే కార్మికులకు, ట్రాక్టర్ ,లారీల కార్మికులకు ఉపాధి , యజమానులు ఇబ్బందులు వచ్చాయని చెప్పవచ్చు. అయితే ప్రభుత్వం ఈ సమస్యకు పరిష్కరం చూపాలని యజమానులు కార్మికుల కోరుతున్నారు.

# కందుల కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేసుకోండి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :**

పత్తికొండ మండలంలోని కంది పంట సాగు చేసిన రైతులందరూ ఖరీఫ్ 2024 నాటికి పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకట్రాముడు పేర్కొన్నా రు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వారు మాట్లాడు తూ, కంది పంట సాగు చేసి పంట నమోదు చేసుకొన్న రైతులందరూ మండలంలోని అన్ని రైతు సేవాకేంద్రాల్లో ప్రభుత్వమే కందులు కొనుగోలు కోసమై రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా అధిక గిట్టుబాటుకు అమ్ముకోవడానికి రైతులకు అవకాశం ఉన్నందున దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ప్రియుడి హత్యాయత్నం కేసులో ప్రియురాలితో పాటు

# మరో నలుగురు అరెస్టు

- దాడికి పాల్పడిన వారంత ఎర్రకోట ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, బీఫార్మసి విద్యార్థులే
- గతం కూడా అరవిందస్వామిని హత్య చేసేందుకు ఇంటి దగ్గర తిరిగిన భరత్ గ్యాంగ్
- వేటకొడవళ్లు స్వాధీనం
- మల్లెల వంక వాగులో దాక్కున్న నిందితులు


దాడికిపాల్పడిన నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజుల క్రితం గాజులదిన్నె ప్రాజెక్టు ఎల్లెల్సీ కాలువ దగ్గర జరిగిన ప్రియుడు వడ్డే ఆరవిందస్వామి పై జరిగిన హత్య యత్నం కేసులో సూత్రధారి ప్రియురాలు బుట్టా ప్రియాంక, పాత్రధారులు నలుగురిని గురువారం సాయంత్రం పోలీసులు ఆరెస్టు చేశారు. దాడికి పాల్పడిన వారు అంత ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, బీ ఫార్మసీ చద వుకునే విద్యార్థులు కావడం గమనార్హం అని పోలీసులు తెలుపుతున్నారు. ఈడిగ భరత్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సీఈసీ ముడవ సంవత్సరం చదువుతున్నాడు. ప్రియాంక కూడా అదే కళాశాల యందు బీటెక్ చదువుతుంది. ఎరుకలి రామాంజినేయులు, వడ్ల కుమారస్వామి ఇద్దరు బీపార్మసి చదువుతున్నారు. గంధాలప్రశాంత్ మాత్రం 10వ తరగతి చదువుతూ నావరాతి బండల పని చేస్తున్నాడు. పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు గత మంగళవారం గాజులదిన్నె ప్రాజెక్టు దగ్గరకు వడ్డె అరవిం దస్వామి తన ప్రియురాలు బుటా ప్రియాంకతో వచ్చారు. అయితే బుట్టా ప్రియాంక రెండవ ప్రియుడు ఈడిగ భరత్ తో కలసి మొదటి ప్రియుడు వడే అరవిందస్వామిని హత్య చేసేందుకు బుట్టా ప్రియాంక, ఈడిగ భరత్లు కుట్రపన్నారు. కుట్రలో భాగంగా అరవిందస్వామితో కలసి గాజులదిన్నె ప్రాజెక్ట్కు వచ్చిన బుట్టా ప్రియాంక ఇచ్చిన సమాచారం మేరకు దేవిబెట్ట ఈడిగ భరత్, దెవబెట్ట వడ్ల కుమారస్వామి, గంధాల ప్రశాంత్ కుమార్, కోడుమూరు కు చెందిన ఎరుకలి రామాంజినేయులు వేటకొడవళ్లతో వడ్డె అరవిందస్వామిపై దాడి చేశారు. అతనికి తీవ్రరక్తగాయాలయ్యాయి. కేకలు వేయడంతో పొలంలో ఉన్నరైతులు కాపాడారు. దీంతో దాడికి పాల్పడిని బుట్టా ప్రియాంక, ఈడిగ భరత్ తో పాటు మరో ముగ్గురు పారిపోయారు. అరవిందస్వామి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రితో చికిత్స పొందుతున్నాడు. కేసునమోదు చేసుకొని సీఐ గంగాధర్ ధర్యాప్తు మొదలు పెట్టాడు. గతంలో కూడా భరత్ గ్యాంగ్ అరవిందస్వామిని హత్య చేసేందుకు గాను వేటకొడవళ్లు, పిడిబాకులతో ఇంటి పరిసరాలలో తిరిగారు అయితే అరవిందస్వామి వీరి దొరకకుండా తప్పించుకున్నాడు. అయితే నింధితులను పట్టుకోవడం కోసం సీఐ పగడ్బందీ వల పన్నాడు. గురువారం సాయంత్రం అగ్రహారం దగ్గర ఉన్న మల్లెల వంక వాగులో ప్రియాంక, భరత్, వడ్ల క మారస్వామి, ప్రశాంత్ క్కుమార్, ఎరుకలి రామాంజినేయులు దాక్కున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వెళ్లి వారిని అరెస్టు చేశారు. వారి దగ్గర నుంచి ఐదు సెల్ఫోన్లు, నేరంకు ఉపయోంచిన వేట కొడవళ్ళు, పల్సర్ మోటర్ సైకిల్, హెూండా ఆక్టివా మోటార్సైకిల్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందుతులు ఐదు మందిపై హత్య యత్నం కేసు నమోదు చేసినట్లు సీఐ గంగాధర్ తెలిపారు

## వినియోగదారుల హక్కులను ఉపయోగించుకోవాలి – సబ్ కలెక్టర్


**ఆదోని, మేజర్ న్యూస్ :** వినియోగదారుల హక్కులను ఉపయోగించుకొని, వస్తు, సామాగ్రి కొనుగోళ్లలో మెలకువలు పాటిస్తూ, వినియోగదారులు మేలుకోవాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా, గురువారం సాయి జూనియర్ కాలేజీ నుండి పట్టణ వీధుల్లో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిధిగా జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి రఘువీర్ మాట్లాడుతూ, ఎమ్మార్పి ధర అంటే ఎక్కువ విక్రయించినా, కల్తీ వస్తువులు, నకిలి విత్తనాలతో మోసం జరిగిన సంప్రదించాలన్నారు. ఆరోగ్య కరమైన ఆహారం విషయంలో వినియోగదారులు మోసపోవద్దని వివరించారు. వినియోగదారుల హక్కులపై అవగాహన, చైతన్యం తెచ్చేవిధంగా విద్యార్థులు, వినియోగదారుల ఫోరమ్ సభ్యులు నినాదాలు చేశారు. ఏలాంటి ఇబ్బందులు ఎదురైన ఆదోని కన్స్యూమర్ ఫోరమ్‌ని సంప్రదించవచ్చని వినియోగదారు రక్షణ మండలి ఆదోని డివిజన్ అధ్యక్షులు ఈసా బాష తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు సీఎస్‌డిటి వలి బాష, వినియోగదారుల కమీషన్ సభ్యురాలు నాజీమ్ కౌసర్, సీపీఐ జిల్లా కార్యదర్శి శివమోహన్‌రెడ్డి, ఆదోని సీపీసీ ఉపాధ్యక్షుడు గౌసూల్ వరా, వినియోగదారుల సంఘం కోశాధికారి జిందే, నరసింహా, సభ్యులు, క్లాసిక్ గౌస్, నిజామి, మజ్హూర్, తదితరులు పాల్గొన్నారు.



## స్థలాలను పరిశీలించిన జేసీ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని గుండ్లగుర్తి, అమడాల గ్రామాలలో స్థలాలను నంద్యాల జిల్లా జేసీ విష్ణుచరణ్ పరిశీలించారు. ఆయా గ్రామాలలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాల యజమానులు దర ఖాస్తులు చేసుకోవడంతో వీటిని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. యజమానులతో మాట్లాడి పెట్రోల్ బంకుల నిర్మాణానికి స్థలాలు అనుకూలమైనవా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి, ఆర్‌ఐ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం


మాట్లాడుతున్న ఈవోఆర్డీ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** ప్రశాసన్‌గావోకి ఓర్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కరిస్తామని ఈవోఆర్డీ పి.శ్రీహరి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో ప్రశాసన్ గావోకిఓర్‌లో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం విన్నపాలను ఈవోఆర్డీ పి.శ్రీహరి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంకా 24వతేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే అర్జీ రూపంలో తమకు తెలియజేస్తే ఆ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెం రాంబ్రహ్మ, పంచాయతీ కార్యదర్శులు, పలువురు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పాము కాటు బారిన పడిన ఉపాధి కూలీ

### ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన ఏపీవో

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** ఉపాధి పనికి వెళ్లిన ఓ మహిళా కూలి పాము కాటుకు గురైన సంఘటన గురువారం బండిఆత్మకూరు లో చోటుచేసుకుంది. బాధితురాలి భర్త ఇచ్చిన వివరాలు మేరకు బండి ఆత్మకూరుకు చెందిన రహమత్ బీ (45) అనే మహిళ గురువారం వారాధి సమీపంలోని పెద్దవాగు వద్ద ఉపాధి పనికి వెళ్ళింది. ఉపాధి పనులలో భాగంగా కాలువలో గడ్డికొస్తూ ఉండగా ఆమెను పాముకాటు వేసిందని ప్రథమ చికిత్స నిమిత్తము వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలు డా. భావన రెడ్డి రహమత్ బికి ప్రథమ చికిత్స చేశారని మెరుగైన వైద్య సేవలు నిమిత్తం ఆమెను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించ్చినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఏపీఓ వసుధ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధితురాలిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో ఆరా తీశారు. సంఘటన సమాచారన్ని స్థానిక ఎంపీడీవో దస్తగిరికి తెలియజేసినట్లు ఏపీవో వసుధ తెలిపారు. ప్రస్తుతం బాధితురాలు రహమత్ బీ కోలుకుంటున్నారని ఏపీవో వసుధ తెలిపారు.


బాధితురాలిని పరామర్శిస్తున్న ఏపీఓ వసుధ

## క్రైమ్ స్పాట్

## వ్యక్తి ఆత్మహత్య

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన కేడం నడిపి మద్దిలేటి కుమారుడు కేడం మధు గోపాల్ బుధవారంనాడు టంగుటూరు శివారు పొలాలలో ఆత్మహత్యా యత్నం చేసుకొని కోలుకోలేక గురువారం ఉదయం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కేడం మధు గోపాల్ బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామానికి చెందిన తన మేనత్త కుమార్తె అయిన మౌనికతో 5 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. నెలరోజుల కిందట వారి సంసార విషయంలో భర్తతో గొడవపడి మౌనిక టంగుటూరు గ్రామానికి వచ్చి తమ తల్లి వద్ద నివాసం ఉంటుంది. తన భార్య కాపురానికి రావడం లేదని మనోవేదన కోటపాడుకు చెందిన మధుగోపాల్ బుధవారంనాడు మధ్యాహ్నం 1గంటల ప్రాంతంలో టంగుటూరు గ్రామ పొలాల్లో పురుగుల మందు త్రాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గురువారంనాడు కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో కోలుకోలేక మృతి చెందగా అతని తల్లి కేడం లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నందివర్గం ఎస్.ఐ వెంకట సుబ్బయ్య తెలిపారు.

## హత్య కేసులో ముద్దాయి అరెస్టు – రిమాండ్‌కు తరలింపు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** హత్యకేసులో ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ రాము తెలిపారు. గురువారం పోలీసు స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ రాము మాట్లాడుతూ మండలంలోని ఇందిరేశ్వరం గ్రామంలో అర్షత్‌వలి హత్యకు గురైన విషయం తెలిసిందేనని అన్నారు. ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన అర్షత్ వలి, శ్రీపతిరావు పేట గ్రామానికి చెందిన షేక్ షిఫి గొర్రెలను చిన్న తిరుమలయ్య పొలంలో మేపుకొని అక్కడే ఉండేవారు. 16వ తేది రాత్రి సుమారు 11.10 గంటల సమయంలో చిన్న తిరుమలయ్య పొలంలో షేక్ షఫి, పెద్దతిరుమలయ కొడుకైన రాజ్‌కుమార్, అర్షత్‌వలి అందరు కలిసి చలిమంట వేసుకొని మాట్లాడుకుంటున్న సమయంలో మద్యం సేవించి అర్షత్ వలి షఫితో మా గొర్రెలను వేరు చేసి మీ గొర్రెలనే ఎందుకు మేపుకుంటున్నావని గొడవపడి చలిమంటలోని అగ్గితోకూడిన కర్రతీసుకొని షఫీవీపుపై కొట్టారు. ఆవేశంతో షపి అక్కడే ఉన్న గొడ్డలితో అర్షత్‌వలి తలపై కొట్టగా రక్తగాయాలు కావడంతో కేకలు వేస్తు కింద పడిపోవడంతో అక్కడే ఉన్న వారు ఆటోలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకరాగ వైద్యులు పరిశీలించి చనిపోయినట్లు నిర్ధారించారన్నారు. మృతుడి భార్య నసిమున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హత్య కేసులో ముద్దాయి అయిన షఫిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కేసు సహకరించిన ఎస్ఐ నారాయణరెడ్డి, హుశేన్‌బాష, ఏఎస్ఐ శంకర్, సంజీవుడు, కానిస్టేబుళ్లు లక్ష్మణరావు, మౌలాలి, శివరాం, రాజశేఖర్, స్వర్ణలను డిఎస్పీ రామాంజి నాయక్ అభినందించారన్నారు.


పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రాము

## వైఎస్సార్సిపి నాయకుల మృతికి గంగుల సంతాపం


భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న గంగుల బ్రిజేంద్రారెడ్డి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రిలోని బసవన్నకట్ట వీధికి చెందిన వైఎస్సార్సిపి నాయకులు, శ్రీవాసవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బి.రాఘురాం తండ్రి బి.పద్మనాభుడు (78), సినియర్ నాయకుడు పోలక్కాయల పెద్దన్న (79)లు అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. సమాచారం అందుకున్న ఆళ్ళగడ్డ వైఎస్సార్సిపి మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి గురువారం ఉదయం చాగలమర్రికి చెరుకొని వారి భౌతికకాయాలను సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు అన్నీ విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వేంట రాష్ట్ర మైనారీటి సెల్ ప్రధాన కార్యదర్శి షేక్.బాబులాల్, పార్టీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, ఎంపీటీ సభ్యులు పత్తి నారాయణ, వ్యాపారవేత్త చక్రం ముల్లా షబ్బీర్ అహ్మద్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి సి.వెంకటరమణ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆర్ఎస్ రమణ, జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల అధ్యాపక అధ్యక్ష అధ్యాపక, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## రైలు కింద పడి రియల్ ఎస్టేట్ వ్యాపారి మృతి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని గణేష్‌నగర్‌లో నివాసముంటున్న పులివెందులకు చెందిన సురేష్‌బాబు అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి అప్పుల బాధ తాళలేక రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సురేష్‌బాబు గత కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అప్పుల పాలై గురువారం కృష్ణానగర్‌లో ఉన్న రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గూడ్స్ రైలు డ్రైవర్ రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే ఎస్ఐ కిరణ్‌బాబు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆటలతో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలి

## -ముగిసిన ఈయస్‌సి 27వ పాలిటెక్నిక్ క్రీడా పోటీలు



మాట్లాడుతున్న తెలుగుగంగ ప్రాజెక్టు ఇంజనీర్ సుబ్బరాయుడు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఈయస్‌సి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈనెల 17వ తేదీన ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా 27వ రీజనల్ ఇంటర్ పాలిటెక్నిక్ ఆటల పోటీలు 19వ తేదీ గురువారం ముగిశాయి. 12 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల నుంచి దాదాపు 396మంది క్రీడాకారులు వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని కనబరిచార ని ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ముగింపు సమావేశానికి తెలుగుగంగ ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ సుబ్బరాయుడు ముఖ్య అతిథిగా హాజరుకాగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, ఈఈఈ విభాగాధిపతి రాజేష్, సివిల్ విభాగాధిపతి శ్రీనివాసరెడ్డి, మెకానికల్ విభాగాధిపతి రఘునాథరెడ్డి, జనరల్ సెక్షన్ విభాగాధిపతి డాక్టర్ సురేష్‌బాబు హాజరై విజేతలకు ట్రోఫీతో పాటు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ ఆటలు ఆడడం విద్యార్థులు అలవాటుగా అలవర్చుకోవాలన్నారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందే అవకాశం ఉందన్నారు. క్రీడలు విద్యార్థులకు ఒక క్రమశిక్షణ గల వ్యక్తిగా తీర్చిదిద్దబడతాయన్నారు. ఆటల పట్ల అభిరుచి గల విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రీడలలో పాల్గొని శారీరక మానసిక వికాసాన్ని పెంచుకుని పట్టుదలతో తమ ఆశయాలను సాకారం చేసుకుని విజయతీరాలను అందుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. క్రీడలలో విజేతలుగా నిలిచిన జట్టు జనవరిలో 28,29,30వ తేదీలలో విశాఖలో జరిగే రాష్ట్ర వ్యాప్త పోటీలలో పాల్గొంటారన్నారు. క్రీడా పోటీలు విజయవంతం నిర్వహించడానికి సహకరించిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మార్గరెట్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందాన్ని, విద్యార్థులను అభినందించారు. అలాగే భవిష్యత్తులో జరిగే మరిన్ని కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారుల జట్లను వివరిస్తూ... వాలీబాల్ బాలుర విభాగంలో జరిగిన ఫైనల్స్‌లో ఈయస్‌సి నంద్యాల, యస్‌వి ఆర్ పాలిటెక్నిక్ నంద్యాల మధ్య జరిగిన పోటీలో నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడాకారులు విజేతగా నిలిచారు. బాలికల విభాగంలోను నంద్యాల పాలిటెక్నిక్, కెవియస్‌ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కర్నూలు మీద గెలిచి విజేతగా నిలిచింది. అలాగే ఉత్కంఠభరితంగా జరిగిన కబడ్డీ ఫైనల్స్‌లో నంద్యాల కళాశాల, బనగానపల్లె వాసవీ కళాశాల మధ్య జరగగా నంద్యాల విజేతగా నిలవగా, ఖోఖో బాలికల ఫైనల్స్‌లో కెవియస్‌ఆర్ కర్నూలు గెలిచింది. బాలుర విభాగంలో స్పోర్ట్స్ సింగల్స్‌లో సూరజ్‌కుమార్ బిట్స్ కర్నూలు దక్కించుకున్నాడు. స్పోర్ట్స్ చాంపియన్ షిప్ జిఎం ఆర్ శ్రీశైలం, గేమ్స్ చాంపియన్ షిప్ నంద్యాల కళాశాల దక్కించుకున్నాయి. బాలుర విభాగంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఓవరాల్ చాంపియన్‌షిప్ జిఎంఆర్ శ్రీశైలం దక్కించుకుంది. బాలికల విభాగంలో సింగల్స్ చాంపియన్ షిప్‌గా స్పందన నంద్యాల కళాశాల నుంచి నిలవగా, స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ జిపిటి బేతంచెర్ల గేమ్స్ చాంపియన్ షిప్ నంద్యాల కళాశాల దక్కించుకున్నాయి. బాలికల విభాగంఓల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఓవరాల్ చాంపియన్ షిప్ నంద్యాల కళాశాల దక్కించుకుంది. అలాగే వివిధ పాలిటెక్నిక్ కళాశాలల నుంచి వ్చిన అధ్యాపకులకు క్రీడా పోటీలు నిర్వహిం చడం జరిగింది. అధ్యాపకుల మధ్య జరిగిన టేబుల్ టెన్నిస్ మెన్ సింగిల్, డబుల్స్ విభాగంలో జిఎంఆర్ శ్రీశైలం, ఉమెన్ సింగిల్ విభాగంలో జిపిటి బేతంచెర్ల అధ్యాపకులు విజేతలుగా నిలిచారు. బ్యాడ్మింటన్ మెన్ సింగిల్, డబుల్స్ విభాగంలో జిపిఎం కర్నూలు, ఉమెన్ సింగిల్స్ విభాగంలో జిపిటి బేతంచెర్ల, డబుల్స్ విభాగంలో నంద్యాల పాలిటెక్నికల్ కళాశాల అధ్యాప కులు విజేతలుగా నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.



మాట్లాడుతున్న పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్



హోరాహోరీగా వాలీబాల్ పోటీలో క్రీడాకారులు



కబడ్డీ....కబడ్డీ అంటూ క్రీడాకారులు మైదానంలో ఆడుతున్న దృశ్యం




గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫిని అందజేస్తున్న దృశ్యం

## వినతులను పరిశీలించి పరిష్కరిస్తాం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రైతుల వినతులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని మండల తహసిల్దార్ విద్యాసాగర్ అన్నారు. గురువారం మండలంలోని కేతవరం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు రెవెన్యూ కార్యాలయానికి రాకుండానే గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం రైతుల వద్దకే అధికారులను పంపించిందని తెలిపారు. అనంతరం రైతుల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవర్ధన్, మండల సర్వేయర్ శంకర్ మాణిక్యం, ఎండోమెంట్ అధికారి మద్దిలేటి, గ్రామ రెవెన్యూ సిబ్బంది వివిధ గ్రామాలకు చెందిన వీఆర్వోలు, విలేజి సర్వేర్లు, రైతులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై సమీక్ష

**కర్నూలుఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పంచాయతీలకు విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై జడ్పీ సీఈఓ జి.నాసర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని జిల్లా ప్రజా పరిషత్ పరిపాలన అధికారులతో జడ్పీ మినీ మీటింగ్ హాల్ నందు ముఖ్య కార్యనిర్వహణ అదికారి జి. నాసర రెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అదికారి వెంకటసుబ్బారెడ్డి సంయుక్తముగా సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సమావేశము నందు 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగ పురోగతి పై, ఎస్సి, ఎస్టి, డబ్ల్యు&సిడబ్ల్యు (ఈఎం ఎఫ్) నిధుల వినియోగము పై మరియు సమాచార హక్కు చట్టము పై సమీక్ష నిర్వహించామన్నారు. ఈ సమావేశము నందు పరిపాలన అధికారులకు తగు సూచనలు జారీచేసినట్లు ఆయన తెలిపారు.

## బాల్యదశలోనే అనారోగ్య సమస్యలను పరిష్కరించాలి



పరీక్షలను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పిల్లల్లో ఐదేళ్లలోపు మెదడు, శరీరం ఎదుగు దల ఉంటుందని, బాల్య దశలోనే అనారోగ్య సమస్యలను గుర్తించం ద్వారా వైద్యచిక్సి అందించి పూర్తిగా సమస్యను పరిష్కరించుకోవచ్చని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారిణి హేమలత అన్నారు. కల్లూరు అర్బన్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ అంగన్‌వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన చిన్నారుల స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులు పౌష్టికాహారం అందింఆచలన్నారు. విటమిన్ల లోపం ఉన్న చిన్నారులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీరాములు, సిబ్బంది ఇర్ఫాన్, సత్యనారాయణ, పద్మ, నజుమున్నీసా, కేజియా, ఖలీల్ పాల్గొన్నారు.

## అమిత్‌షా పార్లమెంటుగా సాక్షిగా క్షమాపణ చెప్పాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** వందకోట్లమంది దేవుడిగా అభిమానించే అంబేద్కర్‌ను పార్లమెంటులో అవమానకరంగా మాట్లాడారని, దీనిపై అమిత్‌షా పార్లమెంటు సాక్షిగా క్షమాపణ చెప్పాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థియువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వి.భరత్ కుమార్‌ఆచారి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని విద్యార్థిసమాఖ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలన్నారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశ ప్రజలను, రాజ్యాంగాన్ని అవమానించి నట్లేనన్నారు. వెంటనే అమిత్‌షా తన మాటలను వెనక్కు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శేఖర్‌నాయుడు, కార్యదర్శి మద్దిలేటి, సుంకన్న, రాజు పాల్గొన్నారు.


## ఘనంగా గాదిలింగప్ప తాత 21వ పూల రథోత్సవం

### పూల రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విరుపాక్షి



భక్తుల మధ్య ఊరేగుతున్న గాదిలింగేశ్వర స్వామి పూల రథోత్సవం

**హాలహర్వి ,మేజర్ న్యూస్:** హాలహర్వి మండలంలోని గూళ్యం గ్రామంలో శ్రీ గాది లింగేశ్వరస్వామి పూల రథిత్సవంలో ఎమ్మెల్యే విరుపాక్షి, వైసీపీ మహిళా నాయకురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్‌లు హాజరయ్యారు. అంబేద్కర్‌కు, వాల్మీకి విగ్రహాలకు పూలమాలు వేసి ఊరేగింపు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గాది లింగేశ్వర స్వామి పూల రథోత్సవంలో పాల్గొనడం అదృష్టమని స్వామి వారు కొలిచే వారికి కొంగు బంగారంలా నిలిచారని అన్నారు.అలాగే అన్నదాన సత్రానికి రూ.10 వేలు మరియు దేవాలయం అభివృద్ధి కొరకు రూ.25 వేలు మొత్తం రూ.35 వేలు రూపాయలు ఎమ్మెల్యే విరుపాక్షి అందజేశారు.ఈ కార్యక్రమానికి ఎస్సై చంద్ర బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు రామరెడ్డి, మండల యూత్ లీడర్ గంగాధర, సర్పంచ్ ఉల్లిగమ్మ, ఎంపీటీసీ మల్లికార్జున, నాయకులు అర్ధగిరి తిప్పరెడ్డి, వీరేశప్ప, కుమార స్వామి, ఎల్లప్ప, గోపాల్, లింగప్ప, నాగరాజు, కృష్ణ, దిబ్బలింగ, బసవరాజు, శేఖన్న,లక్ష్మి నారాయణలు పాల్గొన్నారు.



పూల రథోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే విరుపాక్షి

## ఆధార్ సేవల కోసమే ప్రత్యేక కేంద్రాలు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు తప్పులు లేకుండా సక్రమంగా ఉండేటట్లు చేయడం కోసమే ఆధార్ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ ఉమామహేశ్వరరావు తెలిపారు. మాయలూరు గ్రామ సచివాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆయన గురువారం పరిశీలించారు. మూడు రోజుల నుండి ఇప్పటి వరకు 50మంది ప్రజలు వారి ఆధార్ కార్డులు సవరణలు చేయించుకోవడం జరిగిందన్నారు. ఆధార్‌లో మార్పులు చేర్పుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామ సచివాలయాల్లోనే ఈ పని జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆధార్ కేంద్రం ఆపరేటర్ లక్ష్మి, సువర్ణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

## నిరుపయోగంగా మారిన మెట్ల వంతెన

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** నన్నూరు జాతీయ రహదారిపై నిర్మించిన మెట్ల వంతెన నిరుపయోగంగా మారిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామకృష్ణ విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైవే పైన ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని హైవే అథారిటీ అధికారులకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించిన ఏమాత్రం స్పందించలేదని రోజు వందలాదిమంది పాఠశాల విద్యార్థులు రోడ్డు దాటే క్రమంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను రోడ్డు దాటించడానికి టోల్గేట్ నిర్వాహకులు ఉండేవారని గత ప్రభుత్వంలో మెట్ల వంతెన నిర్మాణం చేపట్టడం జరిగిందని కానీ విద్యార్థులు ఎవరు వాటిని ఉపయోగించడం లేదని అందువల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి హైవేపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి నాగన్న నన్నురు శాఖా కార్యదర్శి ఎస్ మధుసూదన్ పాల్గొన్నారు.



## సమస్యలపై దరఖాస్తులు అందజేయండి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు ఏదైనా వ్యక్తిగత సామాజిక సమస్యలు ఉన్న యెడల సమస్యలపై దరఖాస్తులు అందజేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు గురువారం తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల క్రియాశీలక భాగస్వామ్యం, మద్దతుతో మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి వారి సమస్యలను త్వరగా తన పరిష్కరించడం కోసం 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు సుపరిపాలన వారోత్సవాల కార్యక్రమం సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులు తీసుకొనుటకు ఓర్వకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడమైనదని ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### అద్దంకి చంద్రమోహన్‌కు

## ఉపాధ్యాయ రత్న పురస్కార అవార్డు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లక్ష్మీతాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న అద్దంకి చంద్రమోహన్‌కు ఉపాధ్యాయ రత్న పురస్కార అవార్డు వచ్చింది. ఆల్‌దిబెస్ట్ ఆర్ట్ అకాడమీ వారు చంద్రమోహన్‌కు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ తాను గిరిజనులకు అందించిన విద్యను గుర్తించి తనకు ఈ అవార్డు అందించారన్నారు. అవార్డు పొందిన చంద్రమోహన్‌ను పలువురు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.


అవార్డు అందుకుంటున్న చంద్రమోహన్

## అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించదు


మాట్లాడుతున్న జైలక్ష్మినరసింహయాదవ్

**కల్లూరు, మేజర్‌న్యూస్:** అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించదని ఏఐసీసీ మెంబర్, నంద్యాల పార్లమెంటు కాంగ్రెస్ అధ్యక్షుడు జై లక్ష్మినరసింహయాదవ్ అన్నారు. గురువారం దామోదర్ సంజీవ భవనంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. దేశంలో బీజేపీ నిర్ణయాలు, మాటలు మితిమీరిపోతున్నాయన్నారు. కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్‌షాను వెంటనే తొలగించాలన్నారు. భారతదేశ ప్రజలకు, అంబేద్కర్ వాదులకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో పరిపాలన చేస్తుందన్నారు. ఇది ఎంత కాలం సాగదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పఠాన్‌అబీబ్‌ఖాన్, జాకీర్‌హుసేన్, రజాక్‌వలి, చిన్నయ్య, విశ్వేశ్వరరెడ్డి, మధు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో డిజిటల్ తరగతులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు సమర్థవంతమైన, ఖచ్చితమైన డిజిటల్ తరగతులు ప్రారంభమవుతున్నాయని ప్రిన్సిపాల్ మహమ్మద్‌అల్తాఫ్ తెలిపారు. నగరంలోని మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో గురువారం ఎలైట్ విభాగంలో తల్లిదండ్రుల చేతుల మీదుగా డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తరగతి గదిలో టీచర్ సంక్షిప్తతలను పరిష్కరిస్తూ, వారి ప్రశ్నలకు సమర్థవంతంగా ప్రతి స్పందించడానికి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నామన్నారు. డిజిటల్ తరగతుల వల్ల విద్యార్థులు సామర్థ్యం పెంచడమే కాకుండా ఎక్కువ కాలం గుర్తుండే విధంగా బోధన జరుగుతుందన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యార్థుల పరిపక్వత పెంచడానికి నారాయణ విద్యా సంస్థలు ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ వెంకటేశ్వర్లు, వైస్‌ప్రిన్సిపాల్ నాగేశ్వరి, రాధ పాల్గొన్నారు.


డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్న దృశ్యం

## భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం


వినతిపత్రాలు అందజేస్తున్న రైతులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని తహసీల్దార్ ఉమారాణి తెలిపారు. గురువారం మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామంలో నెలకొన్న పలు భూ సమస్యలపై అర్జీల రూపంలో దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఉమారాణి మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలను పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 58 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ్‌కుమార్, టీడీపీ నాయకులు శివారెడ్డి, మల్లయ్య, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని రూ.5వేల ఆదాయం లేని మస్జీద్‌ల ఇమాంలు, మౌజన్‌లకు గౌరవ వేతనాన్ని కొనసాగిస్తూ జీవో నెం.131ను గురువారం జారీ చేసిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు. ఇమాంల గౌరవ వేతనాన్ని రూ.10వేలు, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ.5వేలు ప్రకారం కొనసాగిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. రాష్ట్రంలోని 5వేల మస్జీదలకు ప్రభుత్వం కల్పించే గౌరవ వేతనం కొనసాగింపు అందుతుందని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.5వేలు ఆదాయం లేని మస్జీద్‌ల ఇమాములు మౌజన్‌లకు గౌరవ వేతనం కొనసాగించడానికి సంవత్సరంకు రూ.90కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని మైనారిటీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతతో ముందుకు సాగుతున్నదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మైనారిటీల సంక్షేమంకు అడుగడుగునా విఘాతం కల్పించి మైనారిటీ సంక్షేమానికి గాలికి వదిలేశారని విమర్శించారు. వక్ఫ్‌బోర్డు ఏర్పాటులో కూడా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఏర్పడిన గం దరగోళాన్ని పరిపాలన శూన్యతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి నియమ నిబంధనలకు అనుగుణంగా పటిష్టమైన వక్ఫ్‌బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.


అమరావతి తన కార్యాలయంలో న్యాయశాఖ కార్యదర్శితో మాట్లాడుతున్న న్యాయశాఖ మంత్రి ఫరూక్

**కోర్టుల పనితీరుపై సమీక్ష :** రాష్ట్రంలో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరుపై రాష్ట్ర న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని తన పేషీలో న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, ముఖ్య అధికార బృందంతో మంత్రి చర్చించారు.

### టీడీపీ సభ్యత్వ నమోదులో

# వైకుంఠం జ్యోతి రాష్ట్రంలో ప్రథమస్థానం

### టెలికాన్ఫరెన్స్‌లో వైకుంఠం జ్యోతిని అభినందించిన సిఎం చంద్రబాబునాయుడు


**ఆలూరు, మేజర్‌న్యూస్:** టీడీపీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో ఆలూరు ను ప్రథమ స్థానంలో నిలిపిన వైకుంఠం జ్యోతి,ప్రసాద్ దంపతులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ప్రశంసలు కురిపించారు. దాదాపు 42వేలకు పైగా సభ్యత్వ నమోదుతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండగా రెండో స్థానంలో రాజం పేట నియోజకవర్గం ఉంది. అయితే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫ రెన్స్‌లో ఈ నెలాఖరున సభ్యత్వ నమోదుకు సమయం ముగుస్తుండడంతో రాష్ట్రం మొత్తం మీద సభ్యత్వ నమోదు పై పరిశీలన చేయగా అందులో వైకుంఠం జ్యోతి ఆలూరు లో 42 వేలకు పైగా సభ్యత్వ నమోదు చేసి రికార్డు సృష్టించారు.అలాగే సభ్యత్వ నమోదు ముగిసిన తర్వాత రాష్ట్రంలో పలు నియోజకవర్గాలకు ఇంచార్జ్ లకు పూర్తి భాధ్యతలను కేటాయిస్తున్నట్లు తెలిసింది. ఆలూరు నియోజకవర్గంలో వైకుంఠం కుటుంబానికి ఒక బ్రాండ్ ఉందని గత 30 ఏళ్లుగా టీడీపీ ఆలూరు నియోజకవర్గంలో తిరుగులేని జెండా ఎగురవేయుటలో వైకుంఠం కుటుంబం ముందు ఉందన్నారు. భర్త వైకుంఠం శివ ప్రసాద్ సూచనలతో యువగలం లో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ వెంట జిల్లా మొత్తం పాదయాత్ర చేసిన ఏకైక మహిళా నాయకురాలని అందుకే గత ఎన్నికల్లో టికెట్ ఇవ్వకున్నా టీడీపీ అభ్యర్థి గెలుపుకోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. అయితే ముఖ్య మంత్రి చంద్రబాబు వైకుంఠం జ్యోతి కష్టాన్ని గుర్తించి ఆమెకు ప్రత్యేకంగా సభ్యత్వ నమోదు కు అవకాశం కల్పించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమె కష్టానికి తగ్గట్టు పార్టీలో సమిచిత స్థానం కల్పించడానికి సిద్ధం అయ్యారని టీడీపీ శ్రేణులు తెలిపారు.ఇంకా వారం రోజుల సమయంలో 50 వేల దాకా సభ్యత్వ నమోదు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు.ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వెన్నెముఖలా వైకుంఠం కుటుంబం ఉంటుందని తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీకి అండగా ఉంటామని వైకుంఠం టీడీపీ అండగా ఉంటామని అన్నారు.


వైకుంఠం జ్యోతి, శివ ప్రసాద్ దంపతులు

### జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడిగా

## పోస్టు ప్రసాద్ ఎంపిక

**డోన్, మేజర్‌న్యూస్:** వైయస్‌ఆర్ పార్టీ నంద్యాల జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడిగా వి.మాధవ్‌వెంకటకృష్ణప్రసాద్(పోస్టుప్రసాద్)ను పార్టీ అధ్యక్షులు వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నియమించినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో మండల వైయస్ఆర్‌సిపి శ్రేణులు, నేతలు, కార్యకర్తలు, పోస్టు ప్రసాద్ అభిమానులు, అనుచరవర్గం హర్షం వ్యక్తం చేశారు.



## మద్యం తాగి అల్లర్లు సృష్టిస్తే జైలు పాలే

- బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ ప్రత్యేక దృష్టి
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామాలలో మద్యం సేవించి అల్లర్లు ఘర్షణ వాతావరణం సృష్టించే వ్యక్తులపై బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ కొరడా ఝులిపిస్తున్నారు. మద్యం సేవించి వికృత చేష్టలు, గొడవలు , అల్లర్లు సృష్టిస్తున్న వివిధ గ్రామాలలోని యువకులపై నిఘా ఉంచి వారి ఆటలు కట్టించి జైలుకు పంపించి శిక్షలు పడేలా ప్రత్యేక దృష్టి చేస్తున్నారు. గత కొంతకాలంగా మండలంలో మద్యం సేవించి ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్న పలువురు యువకులను అదుపులోకి తీసుకొని కోర్టు యందు హాజరు పరిచి జైలు పాలు చేశారు. గురువారం మండలంలోని యర్రగుంట్ల గ్రామానికి చెందిన అన్నదమ్ములు వేణుగోపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి అని యువకులు గ్రామంలో ప్రతిరోజు గొడవపడుతూ అసభ్యకరంగా తిడుతూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తుండడంతో బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ వారిపై కేసు నమోదు చేసి కోర్టు యందు హాజరు పరిచారు. రెండవ తరగతి జడ్జి రాంభూపాల్ రెడ్డి ఇద్దరు అన్నదమ్ములకు పది రోజులపాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.గతంలో ఏ కోడూరు, కడమల కాల్వ, జి సి పాలెం ,నారాయణపురం గ్రామాలకు చెందిన పలువురు యువకులు మద్యం సేవించి గ్రామాలలో అసభ్యకరంగా ప్రవర్తిస్తుంటే వారికి జేల శిక్ష పడేలా ఎస్సై జగన్ మోహన్ చర్యలు తీసుకున్నారు. మద్యం సేవించి గ్రామాలలో అల్లర్లు చేస్తున్న యువకుల ఆట కట్టిస్తున్న బండి ఆత్మలు పోలీసుల తీరుపట్ల ముఖ్యంగా గ్రామాలను మహిళలు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


జైలు పాలైన యర్రగుంట్ల గ్రామానికి చెందిన అన్నదమ్ములు

సూర్య
శుక్రవారం | 20 డిసెంబరు 2024

## ఫెస్టిసైడ్స్ షాపులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తనిఖీ

**గడివేముల మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గడివేములలో దుర్గాభవాని, వెంకటేశ్వర ఫెస్టిసైడ్స్, ఫర్టిలైజర్ షాపులను గురువారం నాడు జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ తనిఖీ చేసి రికార్డును పరిశీలించి ఫర్టిలైజర్స్ స్టాకు ను పరిశీలించారు. దుర్గభవాని ఫెస్టిసైడ్స్ షాపు నందు పెస్టిసైడ్స్ కు చెందిన రికార్డును సరిగా లేనందు వల్ల షాపు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ మండలంలోని రైతులు ఈ



నెల 31వ దీని వరకు పంటలు బీమా చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం పొడిగించి ఒదన్నారు. అనంతరం రైతులతో జొన్న పంటలో కత్తెర పురుగు పై సస్యరక్షణ చర్యలను ఎలా తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతు సేవా సిబ్బందితో వ్యవసాయం సంబంధించిన పలు విషయాలపై పిఎం కిసాన్, పంటల భీమా, కౌలు రైతుల రుణాలపై, గ్యాస్ పొలంబడి తదితర అంశాలపై వ్యవసాయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

**– జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్**

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** రైతులు తమ భూములకు సంబంధించిన భూ సమస్యలను గ్రామ రెవెన్యూ సభలలో అర్జీల రూపంలో ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరన్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని బుర్రారెడ్డిపల్లె గ్రామంలో తహశీల్దార్ సుభద్ర, డిప్యూటీ తహశీల్దార్ మాధవ్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సును గ్రామ సచివాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గ్రామ రెవెన్యూ సభను అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూ సమస్యలను అధికారుల



అర్జీలను పరిశీలిస్తున్న నంద్యాల జె.సి విష్ణు చరన్



రెవెన్యూ సదస్సులో హాజరైన రైతులు

దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ గ్రామ రెవెన్యూ సదస్సులను ప్రవేశపెట్టడం జరిగిందని కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. గ్రామ రెవెన్యూ సదస్సులో వచ్చే భూ సమస్యల అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జె.సి విష్ణుచరన్, తహశీల్దార్ సుభద్ర, డిప్యూటీ తహశీల్దార్ మాధవ్, మండల సర్వేయర్ నాగప్రసాద్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ నారాయణ స్వామి, జూనియర్ అసిస్టెంట్ గోవిందు, విలేజ్ సర్వేయర్లు నాగార్జున, కార్తిక్, వందన, గంగాధర్, వి.ఆర్.ఒలు , గ్రామ సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రసాభాసల మధ్య ప్రజావేదిక

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలపరిషత్ కార్యాయం వద్ద గురువారం ఎపీడిఓ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ సామాజిక తనిఖి బహిరంగ సభ ఇరువర్గాల వాదోపవాదాలు,వాగ్వివాదాల మధ్య జరిగింది. ఈసమావేశానికి ఎపీపీ వీరభద్రుడు, జడ్పిటిసి లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. చాగలమర్రి మండలంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఎంజీ ఎన్ఆర్ఆజీఎస్ ద్వారా 1612 పనులకు సంబంధించి సుమారు రూ. 10.00 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. వాటిలో పని చేసిన కూలీలలకు సుమారు రూ.6.30 కోట్లు,సామాగ్రికి రూ.3.70 కోట్లు మంజూరు చేశారు. ఈ పనులను గ్రామాల వారిగా సామాజిక తనిఖీ సిబ్బంది ఈ నెల 8వ తేది నుండి 17వ తేది వరకు ఇంటింటికి వెళ్ళి విచారించి, అలాగే పని చేసిన ప్రదేశానికి వెళ్ళి కొలతలు నిర్వహించి రికార్డులలో నమోదైన వాటితో పరిశీలించి నివేదికలను తయారు చేసిన గ్రామ సభలు నిర్వహించి వివరించారు. అనంతరం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో మండలంలోని ఆయా గ్రామాల వారిగా నివేధికలను డిఆర్పిలు డ్వామా పిడి జనార్జ్రనావు సమక్షంలో బహిరంగంగా చదివి వినిపించారు. వారు సమర్పించిన నిమేదిక ప్రకారం మండలంలో నిర్వహించిన పనులలో రూ.8.10 లక్షల నిధులు దుర్వినియోగమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగాఆయా గ్రామాల నివేధికలు చదువుతుండగా కొంత మంది టిడిపి నాయకులు కార్యకర్తలు డిఆర్పిలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో వాదోపావాదాలకు దిగారు. అలాగే ఈ నివేదికలకు సంబంధించి చిన్నవంగలి గ్రామంలో నలుగురు రైతులకు ఉద్యాన పంటల సాగుకు ఇచ్చిన టెంకాయ మొక్కలు లబ్దిదారుల పోలంలో లేవని డిఆర్పిలు సభ దృష్టికి తేవడంతో పిడి జనార్థ్రనావు ఏపీఓ నిర్మల, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లపై ఆగ్రహాం వ్యక్త పరుస్తు, రైతులకు మొక్కలు పంపిణి చేసిన తరువాత వారు సాగు చేస్తున్నారా లేదా అనే భాధ్యత మీకు లేదా? సజావుగా విధులు నిర్వర్తించక పోతే విధులనుండి తొలగిస్తామన్నారు. ఈ ప్రజావేదికను వేదికగా చేసుకోని ఫీల్డ్ ఆసిస్టెంట్లను తోలగించాలనే ఉద్ధేశంతో రాజీనామా సమర్పించని గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉద్దేశపూర్వకంగా నిరాధారమైన ఫిర్యాదులను టిడిపికి చెందిన నాయకులు, కార్యకర్తలు పిడికి సమర్పించారు.




ప్రజా వేదికలో మాట్లాడుతున్న ఎంపీపీ వీరభద్రుడు

అదేసమయంలో ప్రజావేదిక వద్ద టిడిపికి చెందిన కొంతమంది ఫీల్డ్అసిస్టెంట్లతో వాగ్వివాదానికి దిగడంతో పోలీసులు వారించారు. మండలంలోఇప్పటి వరకుగోల్లూరు. చింతలచెరువు. చిన్నబోధనం. గోడిగనూరు, మల్లెవేముల గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు, రాజీనామా చేయడంతో, ఆ గ్రామాల సామాజిక తనిఖీలో వత్తిడి చేయకుండా మిగిలిన రాజీనామా చేయని ఫీల్డ్ అసిస్టెంట్లపై సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారులు.స్థానిక చేయని ఫీల్డ్ అసిస్టెంట్లపై సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారులు, స్థానిక నాయకులు వత్తిడికి గురిచేయడం గమనార్హాం. మద్దూరు గ్రామాని కి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్పై ఏకంగా 59 పీర్యాలు అధికారులకు సమర్పించడం జరిగింది. ఈ ఫిర్యాదులపై విచారణ ఏపిడి సాంబశివరావుకు అప్పగించినట్లు తెలిసింది. ఇప్పటి వరకు నిర్వహించిన 17 విడతల సామాజిక తనిఖీ ప్రజావేదికలకు ఏలాంటి పోలీసు భద్రత ఏర్పాటు చేయక సాధారణంగా సభలను అధికారులు నిర్వహించారు.గురువారం నిర్వహించిన సభ ప్రత్యేక పోలీసు భద్రత మధ్య నిర్వహించడం విశేషం. ఆళ్ళగడ్డ రూరల్ సిఐ, సంజామల ఎస్ఐ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.జెడ్పిటిసి లక్ష్మీదేవి. ఎపిడిలు సాంబశివరావు. బాలాజినాయక్. అన్వరా బేగం, ఎస్ఆర్పి మురాద్, ఈఓపిఆర్డి తాహీర్ హుసేన్, ఏపీఓ నిర్మలాదేవి. సర్పంచ్లు బాలీశ్వరరెడ్డి, గోవిందయ్య, ఏఈలు కోండారెడ్డి, జగ్గయ్య డిఆర్పిలు, అన్నీ గ్రామాల కు చెందిన టిఏలు, ఎఫ్ఎలు, మేటిలు, ఉపాధిహామి కూలీలు, గ్రామస్తులు పాల్గోన్నారు. ప్రజా వేదికకు వచ్చిన వెశీకర్లకు భోజన వసతి కల్పించకపోవడం కొసమెరుపు..

### వీఆర్వో శ్రీనివాసులు కుటుంబానికి ఆర్థిక సాయం

**తుగ్గలి, మేజర్న్యూస్:** తుగ్గలి మండల పరిధిలోని పగిడిరాయి గ్రామానికి చెందిన రామకొండ గ్రామ వీఆర్వో కెటి.శ్రీనివాసులు(37) రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దీంతో ఆయన భార్య కళావతికి గురువారం రెవెన్యూ అసోసియేషన్ తరపున తహసీల్దార్ కె.రమాదేవి రూ.66వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గతంలో కూడా ఆర్థిక సాయం అందజేశామన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటిని త్వరగా అదే విధంగా



చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, వీఆర్వోలు కాశీరంగస్వామి, వెంకటరాముదు, నయోమి పాల్గొన్నారు.

## ప్రభుత్వం అనుమతించిన పనులను మాత్రమే చేయాలి.. ఈఓఆర్డీ

**-గొల్లలదొడ్డి గ్రామ సచివాలయాన్ని తనిఖీ**
**-ప్రతి రికార్డును సక్రమంగా భద్రపర్చాలని సూచన**
**-చెత్త సంపద కేంద్రాల పై నిర్లక్ష్యం తగదు**

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గొల్లలదొడ్డి గ్రామములో గురువారం మండల విస్తరణధికారిఈశ్వరయ్యస్వామితనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది సచివాలయంకు వచ్చే ప్రజలతోశాంతియుతంగా సమాధానం చెప్పాలని,సచివాలయంలో పనులు పెండింగ్లేకుండాచూడాలని సూచించారు. అదేవిదంగా అన్ని




రికార్డులు పరిశీలిస్తున్న ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి

రికార్డ్స్ సక్రమంగా మెయింటెయిన్ చేయాలని సూచించారు. చెత్త నుండి సంపద కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవరించరాదని,గ్రామములో పరిశుభ్రత, పచ్చదనం,పరిరక్షణ చర్యలు చేపట్టా లని, సచివాలయం ఉద్యోగులు సమయ పాలన పాటించాలని ప్రజలకు అందుబాటులో వుండి ప్రభుత్వం అనుమతించిన గ్రామ అభివృద్ధి పనులను చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామలింగమ్మ, పంచాయితీ సెక్రటరీ ఈరన్న, సచివాల యం సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ.ఒ సతీష్ కుమార్ రెడ్డికి పి.ఆర్ మరియు ఆర్డీగా బాధ్యతలు



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె ఈ.ఒగా పని చేస్తున్న ఈ.ఒ సతీష్ కుమార్ రెడ్డికి పి.ఆర్ మరియు ఆర్డీగా పూర్తి బాధ్యతలను అప్పగిస్తున్నట్లు నంద్యాల జిల్లా పంచాయితీ అధికారి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ.ఒగా సమర్ధవంతంగా పనులు నిర్వహిస్తున్న సతీష్ కుమార్ రెడ్డికి మరియు ఈ బాధ్యతలను అప్పగించారు.

## గుడ్ గవర్నెన్స్ వీక్‌ను విజయవంతం చేయండి

**ఎంపిడిఓ సుహాసినమ్మ**

**వెల్దుర్తి, మేజర్న్యూస్ః** గుడ్ గవర్నెన్స్ వీక్‌ను విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారిణీ సుహాసినమ్మ అన్నారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రశాసన్ సప్తహు వేడుకల కోసం వారం రోజులపాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పబ్లిక్ సర్వీసులను మెరుగుపరచడానికి ప్రభుత్వ యంత్రాంగం కలిసి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఓ సుహాసినమ్మ

## రోడ్లపై ఉన్న పందులను గ్రామానికి దూరంగా తరలిస్తాం



మాట్లాడుతున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి

**కొలిమిగుండ్ల,మేజర్న్యూస్:** కొలిమిగుండ్ల మండలంలోని అన్ని గ్రామాలలో పందులు వీవధుల్లో తిరుగుతూ ఇంటి కాంపౌండ్ వాల్ లోపల సంచరిస్తున్నందున ప్రజలకు డెంగ్యు జ్వరాలు వస్తున్నాయని మరియు పందుల వలన రైతులకు సర్వసభ్య సమావేశంలో కోరి ఉన్నారు. వారి ఫిర్యాదు మేరకు పందులను గ్రామాలకు దూరంగా యజమానులు తీసుకొని వెళ్లవలసినదిగా సర్వసభ్య సమావేశంలో తీర్మానించడం జరిగింది. కావున ఈ క్రింద కనబరిచిన పందులన్నీంటిని గ్రామాలకు దూరంగా తీసుకొని వెళ్లవలసినదిగా తెలియజేయడమైనది. లేనిచో చట్టరిత్యా గ్రామ పంచాయితీ సెక్రెటరీ మరియు పోలీసు శాఖ సహకారంతో పందులను ప్రత్యేక వాహనంలో గ్రామాలకు దూరంగా పంపడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

## అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

**కర్నూలు క్రైమ్, మేజర్న్యూస్:** కేంద్ర మంత్రి అమిత్‌షాను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్‌జిలానీబాష డిమాండ చేశారు. అఖిత భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు గురువారం నగరంలోని పాత బస్టాండులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవనమానిస్తూ మాట్లాడిన అమిత్‌షా వెంటనే తన పదవికి రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న, ప్రధాన కార్యదర్శి ఎన్.సుంకన్న పాల్గొన్నారు.




ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

## తప్పులను సరి చేసేందుకే రెవెన్యూ సదస్సులు



క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ : ఆన్‌లైన్‌లో తప్పులను నమోదు అయిన వాటిని ఆధారాలతో సహా తమకు సమర్పిస్తే వాటిని సరి చేస్తామని మండల ప్రత్యేక అధికారి ఏ.నూకరాజు అన్నారు.మండల పరిధిలోని కంబాలపాడు గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సును ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ భూముల నకల్‌లను సమర్పించి పట్టదారు పాసుపుస్తకాలను పొందాలని ఆయన సూచించారు.డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మణ్‌రాజు మాట్లాడుతూ రైతుల భూ సంబం ధమైన సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈఓ వై.గురురెడ్డి,ఫారెస్టు బీట్ కానిస్టేబుల్ రామచంద్రుడు,విఆర్ఓ కె.ప్రహ్లద,సచివాలయ సిబ్బంది,ఇంకా పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోండి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రీసర్వేలో సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని ఆర్డిఓ విశ్వనాథ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చేపట్టిన రీ సర్వేలో ఏమైనా లోటుపాట్లు ఉంటే రైతులు రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవడం ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చున్నారు. ఆన్లైన్, మ్యుటేషన్ తదితర సమస్యలు ఉన్నవారు అర్జీలు సమర్పించాలని ఆయన కోరారు. అలాగే గ్రామంలో ఇతర శాఖలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. వాటిని కూడా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, మండల సర్వేయర్ రవి ప్రకాష్, విఆర్వోలు, ఆర్ఐ, డిప్యూటీ తాసిల్దార్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అర్జీని పరిశీలిస్తున్న ఆర్డీవో

## పెద్దకడుబూరు తహశీల్దారు కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ తనిఖీ



**పెద్దకడుబూరు,మేజర్ న్యూస్:** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయాన్ని అదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గురువారం సందర్శించారు. అనంతరం రెవెన్యూ అధికారులు విఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ఆయన ఆరా తీశారు.గతంలో వివిధ గ్రామాలలో జరిగిన గ్రామసభలో వచ్చిన అర్జీలపై ఎంతవరకు పరిష్కారం చేశారని ఆయన తహశీల్దారు శ్రీనాథ్ ప్రశ్నించారు. అలాగే ఈనెలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో రైతులు నుంచి వచ్చిన అర్జీలనుకూడా పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారు శ్రీనాథ్.జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు. విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామసభకు ఐదు దరఖాస్తులు

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంబదహల్ గ్రామములోగురువారం రెవెన్యూ గ్రామసదస్సునిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవిన్యూ గ్రామ సదస్సులు ఏర్పాటు చేసిందని ఈ రెవిన్యూ సదస్సులో ఇచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం ఆన్లైన్ నమోదు చేసి నిర్ణీత కాలంలో వాటి పరిష్కారం చూపాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశించింది తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును నాణ్యత తో పరిశీలించి పరిష్కారం చూపాలని సంసంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నిలిచిపోయిన ఉన్నత పాఠశాల పనులను పరిశీలించి ఆరాతీశారు, గ్రామంలో ఆయా కాలనీలను పరిశీలించి మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల సర్వేయర్ నాగభూషణం, వీఆర్ఓ శేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



రెవెన్యూ గ్రామ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి

## సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన డి ఈ. గంగాధర్



**గడివేముల మేజర్ న్యూస్:** మండలంలోని పల్లె పండుగ కార్యక్రమంలో మండలానికి రెండు కోట్ల 50 లక్షల రూపాయల నిధులను సిసి రోడ్ నిర్మాణానికి మంజూరయ్యాయి. మండలంలోని దుర్వేసి, గడివేముల, తిరుపాడు, సోమాపురం, చిందుకూరు గ్రామాలలో నిర్మాణా లు చేపట్టిన సిసి రోడ్డు పనులను గురువారం నాడు డి ఈ గంగాధర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కాంట్రాక్టర్లతో డి ఇ. గంగాధర్ మాట్లాడుతూ గ్రామాలలో నాణ్యత కలిగిన సీసీ రోడ్లు వేయాలని సిసి రోడ్లపై నాణ్యత లేకపోతే కాంట్రాక్టర్లపై చర్య తీసుకుంటామన్నారు. కాంట్రాక్టర్లు అవినీతి చేయ కుండా నాణ్యత కలిగిన సిసి రోడ్లను నిర్మించాలని కాంటా క్టను కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ భాస్కర్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## నిన్ను వలె.. నీ పొరుగు వారిని ప్రేమించాలి

**మల్లెల గ్రూప్స్ ఆధ్వర్యంలో అందరి క్రిస్మస్ వేడుకలు**

**300 మంది దివ్యాంగులకు,వృద్ధులకు, వితంతువులకు దుస్తులు పంపిణీ**



వస్త్రాలు పంపిణీ చేస్తున్న మల్లెల దంపతులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** నిన్నువలె నీపొరుగు వారిని ప్రేమించడమే నిజమైన క్రిస్మస్ అని, క్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరు అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మల్లెల గ్రూప్స్ అధినేత, డా.మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, సునీలా ఆల్ ఫ్రెడ్ లు పేర్కొన్నారు. మల్లెల గ్రూప్స్ అధినేత, డా.మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మిగనూరు పట్టణంలో క్రిస్టియన్ రిఫార్మ్డ్ చర్చి ఆవరణంలో అందరి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మల్లెల అల్‌ఫ్రెడ్‌రాజు 300 మందికి పైగా వికలాంగులకు, వృద్ధులకు,వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.సి చర్చి పాస్టర్ యం.యస్.రవితేజ వాక్యోపదేశం చేశారు. ఈ సభలో మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు సతీమణి సిస్టర్ మల్లెల సునీల ఆలపించిన క్రైస్తవ మధుర గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాల్ కోట ఖదీర్, జమాత్-ఏ-ఇస్లామ్ హిందూఅధ్యక్షులుచాంద్‌బాషలు మాట్లాడుతూ మల్లెల ఆల్ ఫ్రెడ్‌రాజు కుల,మతాలకు అతీతంగా చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గత 19 సంవత్సరాల నుండి పేదలకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు తన పుణ్య తల్లిదండ్రులైన దివంగతులు జీవరత్నం, సుశీలమ్మల స్ఫూర్తితోఅణగారిన వర్గాలకు అండగా ఉంటున్నారని, మన మతం, మన తత్వం, మానవత్వంగా పయనిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి ఆర్‌సి చర్చి సంఘ పెద్దలు దేవ ప్రసాద్, సాల్మన్, ఐడియల్ యూత్ మూమెంట్ అధ్యక్షులు ముల్లా ఇస్మా యిల్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు బీసీ నాగ రాజు, పూలే,అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ సింగనేటి నరసన్న, ప్రతిభా భారతి, బీసీ సంఘం నాయకులు డాక్టర్ గణేష్, బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ మహిళ ఐక్యవేదిక నాయకురాలు ఈ.భారతమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ యు.రాము, మల్లెల గ్రూప్ సభ్యులు న్యూ లైఫ్ సామేలు, శంకర్, అజిత్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కరించుకోండి

**జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎస్.బోయినపల్లె గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని రైతుల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి, రికార్డులను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పట్టా పొలం ఉంటే ప్రభుత్వ భూమి అని రికార్డులలో ఉండడంతో అలాగే రెండువేల కోట్ల ఖాతా నెంబర్లు అధికంగా ఉన్నాయని ఈ సమస్యను ఆమె దృష్టికి రైతులు తీసుకొచ్చారు. ఇలాంటివి గ్రామాలలో ఇంకా ఏవైనా ఉంటే రికార్డులను పరిశీలించి నా దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మకు ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బి.నవ్య మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. గ్రామాలలో భూ సమస్యలు ఉంటే మండల తహశిల్దార్ కార్యాలయానికి వెళ్ళి అర్జీ రూపంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులో దాదాపు 20 దరఖాస్తులు వచ్చినట్లు తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని రైతులకు హామిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశిల్దార్ గురుస్వామిరెడ్డి, మండల సర్వేయర్ హేమంత్‌కుమార్‌రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు రమణారెడ్డి, మౌలాలి, ఎల్లకృష్ణ, ప్రసాద్, ఉమ్మన్న, పద్మావతి, గ్రామ టిడిపి నాయకులు నర్సింగ్ కాంతారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న జేసి బి.నవ్య

## రూ .192 కోట్ల నిధులతో 75 లక్షల పని దినాలు.. ఉపాధి హామీ పీడీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధి పిడి జనార్దన్ రావు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఎంజీఎన్ఆర్ఎస్ ద్వారా రూ.192.00 కోట్ల నిధులతో కూలీలకు 75లక్షల పని దినాలు కల్పించామని నంద్యాల జిల్లా డ్వామా పిడి జనార్ధన్రావు వెల్లడించారు. ఆయన గురువారం స్థానిక ఎంపీడిఓ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడతూ రూ. 136.00 కోట్ల నిధులు పని చేసిన కూలీలకు, రూ.56.00 కోట్లు వస్తు సామాగ్రికి కేటాయించినట్లు ఆయన తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 1023 సిసి రోడ్ల నిర్మాణానికి రూ.85.85 కోట్ల నిధులు మంజూరు చేశామని వాటిలో ఇప్పటి వరకు 977 రోడ్లతో 96% గ్రౌండ్ చేశామన్నారు.557 రోడ్ల నిర్మాణం పూర్తి అయ్యిందన్నారు. ఎన్ఆర్ఆజిఎస్ సిసి రోడ్ల నిర్మాణంలో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. జిల్లాలో 657 గోకులం షెడ్లు మంజూరు కాగా వాటిలో 36 పూర్తి అయ్యాయన్నారు. అలాగే ఈ సథకం ద్వారా పశువుల పెంపకం దారులకు 10 నుండి 50 సెంట్ల విస్తీర్ణంలో గడ్డి సాగు చేయటానికి నిధులు మంజూరు చేస్తామని. అబ్దిదారులు స్థానిక ఎపిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఎన్ఆర్ ఎజిఎస్ పథకం ద్వారా గ్రామాలలోని ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించటానికి నిధులను మంజూరు చేస్తున్నట్లు డ్వామా పిడి జనార్ధనరావు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడిఓ రాజేంద్ర ప్రసాద్. ఈఓపిఆర్డి తాహీర్హుసేన్ తదితరులున్నారు.

## అమీత్ షా పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

**– అమీత్ షా దిష్టిబొమ్మ దగ్ధం**

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** ప్రపంచ మేధావి, అపర జ్ఞాని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై సాక్షాత్తు పార్ల మెంట్లో కేంద్ర మంత్రి అమీత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఏపిడబ్ల్యూఎఫ్ తాలుకా కార్యదర్శి రాముడు, ఉపాధ్యక్షులు రవిచంద్రలు తీవ్రంగా ఖండించారు. గురువారం కేంద్ర హోమ్ మినిష్టర్ అమీత్ షా చట్టసభల్లో అంబేద్కర్‌ను అవమాన పరచినందుకు దానికి నిరసనగా, పత్తికొండ స్థానిక అంబేద్కర్ సర్కిల్లో కేంద్ర హోమ్ మినిష్టర్ అమీత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రి అమీత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే దళిత జాతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ఎక్కడవరకైనా తెగబడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో, దేశంలో అన్ని వర్గాల ప్రజలతో ఏకం చేసి ఐక్య ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు రమణ, దళిత సమైక్య సంఘం నాయకులు శ్రీనివాసులు, థామస్, జయన్న, విద్యార్థి సంఘం నాయకులు మధుబాబు,వివిధప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# అధినేత నిర్ణయమే శిరోధార్యం

## –కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లా సాగునీటి సంఘం అధ్యక్షునిగా ఎంపిక అధినేత నిర్ణయమే శిరోధార్యమని కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. గురువారం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం పాలకుర్తి తిక్కారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో గెలుపొందిన టీసీ, డీసీ సభ్యులను అభినందించారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ మద్దతుదారుల గెలుపు కృషి చేసిన ప్రతి ఒక్కరికి, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికపై చర్చించారు. నియోజకవర్గాల వారీగా నాయకులు సూచించిన పేర్లను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు పంపించామన్నారు. ఆయన నిర్ణయం



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

తీసుకొని జిల్లా పార్టీకి తెలియజేసినా తర్వాత వారి పేర్లను ప్రకటించడం జరుగుతుందన్నారు. అనంతరం సాగునీటి సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కేఈ శ్యామ్‌కుమార్, బొగ్గుల దస్తగిరి, పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, వీరభద్రగౌడ్, రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

# శర వేగంగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

## – తాటికొండ బుగ్గరాముడుకు కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు



ముళ్ళ పొదలతో అధ్వాన్నంగా ఉన్న రోడ్డు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నందమూరినగర్‌లోని 38వ వార్డులో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. వార్డు పర్యటనలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌కు వార్డు ప్రజలు ఆయన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి ఆయన శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఫిరోజ్ సూచనలతో రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. వార్డు ఇన్‌చార్జి తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ 24 గంటల్లో రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ళల్లో వైఎస్ఆర్‌నగర్, నందమూరినగర్‌లను వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. వార్డుల్లో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే చెతికెల పడ్డాయని అన్నారు. ఇక్కడి ప్రజలు దుమ్ము దూళితో, రోడ్డు వెంట పిచ్చిమొక్కలు, ముళ్ళచెట్లతో నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఈ విషయం ఫిరోజ్ దృష్టికి తీసుకెళ్ళడంతో స్పందించిన ఆయన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తీర్చడం జరిగిందని అన్నారు. అందుకు న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌కు, టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌కు, టీడీపీ వార్డు ఇన్‌చార్జి తాటికొండ బుగ్గరాముడులకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



రోడ్డును నిర్మించిన దృశ్యం

### పాఠశాల ప్రహరీ గోడపై

# మత ప్రచారాలు తొలగించాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రహరీగోడపై ఒక మతానికి చెందిన బోధనలు, వ్యాఖ్యలు రాస్తూ మతప్రచారాలు నిర్వహిస్తున్నారని, ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా మోర్చా అధ్యక్షురాలు గొందిపల్లె మాలతి, బీజేపీ నాయకులు రామాంజనేయులు, ఎస్సీ మోర్చా నాయకులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని డీఈవో కార్యాలయంలో డీఈవో శామ్యూల్‌పాల్‌కు వినతిపత్రం అందజేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 28ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు, ప్రాంగాణాల్లో మతపరమైన ప్రచారాలు నిషిద్ధమని, దీనిన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత ప్రచారాలను అడ్డుకోవాలని కోరారు. వెంటనే చర్యలు తీసుకొని ప్రహరీగోడపై ప్రచారాలను తొలగిస్తామని డీఈవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువనాయకుడు మధుగౌడ్, ఏబీవీపీ నాయకులు మహేంద్ర, అశోక్, బీజేపీ నాయకులు శేఖర్ పాల్గొన్నారు.



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# కానిస్టేబుల్ శారీరక సామర్థ్య పరీక్షలకు పకడ్బందీ ఏర్పాటు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కానిస్టేబుల్ శారీరక సామర్థ్య పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. గురువారం శారీరక ధారుఢ్య పరీక్షలు నిర్వహించే రెండ వ బెటాలియన్ మైదాన్ని ఎస్పీ పరిశీలించారు. మైదానంలో చేపట్టాల్సిన పనులపై పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలక్ట్రిటిసిటీ, ఇంటర్నెట్, వైద్యవంటి వసతుల ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. 1,600మీటర్స్, లాంగ్‌జంప్, 100మీటర్స్ పరుగు పందెం ప్రదేశాలను పరిశీలించారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుసేన్‌పీరా, క్రిష్ణమోహన్, ఏపీఎస్పీ అడిషనల్ కమాండెంట నాగేంద్రరావు, డీఎస్పీలు బాబుప్రసాద్, షర్ఫుద్దీన్, మహబూబ్‌బాష, రమణ, సీఐలు పాల్గొన్నారు.



మైదానాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

# ఫిర్యాదుల స్వీకరణకు స్పెషల్ డెస్కుల ఏర్పాటు



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సుపరిపాలన వారోత్సవాలు–గ్రామాల వైపు పరిపాలన కార్యక్రమంలో భాగంగా అన్ని మండలాల్లో ఫిర్యాదుల స్వీకరణకు స్పెషల్ డెస్కుల ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 24 వరకు ప్రశాసన్ గావోకి ఓర్‌ను నిర్వహించనున్న సందర్భంగా గురువారం నుంచి జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభమైందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు చేరువ చేయడమే సుపరిపాలన వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ అవకావశాన్ని ప్రజలు వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అయ్యప్పస్వామికి పడిపూజ మహోత్సవం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో వెలసిన శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్‌లాల్ ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి పురోహితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు బింగుమళ్ళ శ్యాంసుందర్‌గుప్త, బుగ్గరాముడు, తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప పడిపూజకు హాజరైన అయ్యప్ప భక్తులు

# అభా సేవలను వినియోగించుకోవాలి

## – జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులు అభా సేవలను వినియోగించుకోవాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన తన ఛాంబర్‌లో విలేఖరులతో మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ ఈ–డిజిటల్ సేవల కోసం పేషెంట్‌కు సంబంధించిన ఆధార్‌కార్డుకు లింక్ అయిన మొబైల్, ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు, ఆబా ఐడీకార్డు వెంట తీసుకరావాలన్నారు. ఆసుపత్రిలో అభా ఐడీ ద్వారా పేషెంట్‌కు సంబంధించి ప్రతి హిస్టరీ అందులో పొందుపరుస్తారన్నారు. దీని వల్ల రోగికి ట్రీట్‌మెంట్ ప్రాపర్‌గా అందుతుందన్నారు. దీని వల్ల రోగులు క్యూలైన్‌లో నిల్చొని సమయం వృధా కాదన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కాంట్రాక్ట్ సిబ్బందికి రెన్యువల్ కష్టాలు

**బండి ఆత్మకూరు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది రెన్యువల్ కోసం గత కొన్ని నెలలుగా అధికారుల దగ్గర మొరపెట్టుకుంటున్న తమ దరఖాస్తులను రిజెక్ట్ చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే...**

- **రెన్యువల్ కోసం వెళితే రిజెక్ట్ చేస్తున్న వైనం**
- **కొళాయి కనెక్షన్ల పన్ను వసూలు కోసం మరో సిబ్బందిని నియమించేలా ప్రణాళికలు?**
- **మరో సిబ్బంది పేరు నమోదు చేసి రెన్యువల్‌కి రావాలని హుకుం?**

**బండి ఆత్మకూరు రూరల్ , మేజర్ న్యూస్ :**

బండి ఆత్మకూరు గ్రామ పంచాయతీలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఆరు మంది సిబ్బంది తమ సర్వీసును రెన్యువల్ చేయాలని గత 18 నెల నుండి అధికారులకు మొరపెట్టుకుంటున్న ఫలితం లేకపోయిందని సిబ్బంది వాపోతున్నారు. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి రెన్యువల్ కోసం పంపించారని అప్పటినుండి తమ సమస్య పరిష్కారంలో ఎలాంటి చలనం లేకుండా పోయిందని, మరల ఇప్పుడు మళ్ళీ రెన్యువల్ చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తమ రెన్యువల్ సమస్యను తీసుకెళ్తే కొన్ని పొంతనలేని సమాధానాలతో సిబ్బంది ఫైళ్లను రిజెక్ట్ చేసి




పంపినట్లుగా తెలుస్తుంది. బండి ఆత్మకూరు గ్రామ పంచాయతీలో దాదాపు 11 వందల కొళాయి కనెక్షన్లు ఉన్నాయని,పన్నులు సేకరించడంలో గతంలో ఉన్న పంచాయతీ అధికారి నిర్లక్ష్యంలో అవకతవకలు జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం కొళాయి కనెక్షన్ల పన్నులు సేకరించడానికి మాత్రమే ప్రత్యేకంగా మరొక సిబ్బందిని నియమించాలని ఆలోచనలతో స్థానిక పంచాయతీ కార్యదర్శి ,డిఎల్పిఓ అధికారి గోప్యంగా నడుపుతున్నట్లు విషయం బయట పొక్కింది. తమ సర్వీసు అది ఎందువల్ల కోసం వెళితే మరో సిబ్బందిని నియమించేలా గ్రామసభ తీర్మానం చేసుకొని రావాలని డీఎల్పిఓ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు బండి ఆత్మకూరు కాంట్రాక్టు సిబ్బందికి సూచించినట్లుగా కేవలం కొళాయి పనులు వసూలు చేయడం కోసం మరొక సిబ్బందిని ప్రత్యేక నియమించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే తమ సర్వీసు రెన్యువల్ కోసం పై అధికారులకు కొంతమేర ముడుపులు కూడా బండి ఆత్మకూరు గ్రామ పంచాయతీ కాంట్రాక్టు సిబ్బంది చెల్లించినట్లు బయట ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై డిఎల్పిఓ రాంబాబును వివరణ కోరగా బండి ఆత్మకూరు గ్రామపంచాయతీలో కొళాయి కనెక్షన్ల పన్ను వసూలులో అవకతవకలు ఉన్నాయని, గ్రామపంచాయతీ ఆదాయంతో పోల్చుకుంటే సిబ్బంది జీతాలకే ఎక్కువ చెల్లించాల్సి వస్తుందని అన్నారు. కొళాయి కనెక్షన్ల పన్ను విషయంలో స్థానిక సర్పంచుతో చర్చించి తీర్మానం ద్వారా సిబ్బందిని నియమించుకునే అవకాశం ఉంటే చూడాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించినట్లు తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల రెన్యువల్ విషయం తన దృష్టికి వస్తే మరోసారి పరిశీలించి పరిష్కరిస్తామని డిఎల్పిఓ రాంబాబు తెలిపారు.